ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధాన న్యాయయూర్తి నందికొండ నర్సింగ్‌రావు

ఉపాధ్యాయులు.. నవసమాజ నిర్మాతలు

ఆర్కేపురం, సెప్టెంబర్ 22 : నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు మాత్రమేనని సిటీ స్మాల్ కాస్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి నందికొండ నర్సింగ్‌రావు అన్నారు. ఆదివారం కొత్తపేటలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో లీగల్ అవగాహన సదస్సు, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి నర్సింగ్‌రావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుకు ఉంటుందన్నారు. ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులు వేసిది ఉపాధ్యాయులేనన్నారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు బాధ్యతతో ఉండి విద్యార్థులను అన్నిరంగాల్లో తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి పి.శ్రీదేవి, ఎం.నర్సింహరావు, పెద్ది శివప్రసాద్, సందీప్‌రావు, ఎండీ ఇస్మాయిల్, జార్జ్‌పాల్, రాము, నరేందర్ పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక..

నూతనంగా ఎన్నికైన కొలను శివారెడ్డి కాలనీ కార్యవర్గం

మన్సూరాబాద్, సెప్టెంబర్ 22 : మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి కొలను శివారెడ్డి కాలనీ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం కాలనీలో నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొలను నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొలను దేవేందర్‌రెడ్డి, జి. నర్సింహులు, ప్రధానకార్యదర్శిగా జి. శ్రీనివాసరావు, కార్యదర్శిగా సీహెచ్. మహేశ్, సంయుక్త కార్యదర్శులుగా సీహెచ్. శ్రీనివాస్ రెడ్డి, ఐతరాజు రాజు, కోశాధికారిగా బి. చంద్రయ్య, కార్యవర్గసభ్యులుగా ఎస్. నాగభూషణం, ఎస్.వెంకట్‌రెడ్డి, ఎస్.కేశవరెడ్డి, ఎస్పీ. శ్రీనివాస్, ఏ.యాకూబ్‌రెడ్డి, జి. జగన్మోహన్‌రెడ్డి, ఎస్.వెంకటేశ్, జి. సురేందర్‌రెడ్డి, లింగరాజు, సీహెచ్. నర్సింహ నియమితులయ్యారు.

విశ్వకర్మలు అన్నిరంగాల్లో రాణించాలి

కందుకూరు, సెప్టెంబర్ 22 : విశ్వకర్మలు అన్నిరంగాల్లో రాణించాలని మండల పరిషత్ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి తెలిపారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని నేదునూరులో విశ్వకర్మ చిత్రపటానికి నివాళులర్పించారు. సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. విశ్వకర్మలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగాలని, అన్ని విధాలుగా ఆదుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిరిగిరి ముకుందాచారి, రామకృష్ణా చారి, బ్రహ్మచారి,ఈశ్వరాచారి, నర్సింహా చారి, శ్రీనివాస చారి, జగన్ చారి, గణేశ్ చారి, సద్గుణా చారి, పవన్ చారి, వివిధ పార్టీల నాయకులు గంగుల కృష్ణారెడ్డి, రాకేశ్ గౌడ్, రవీందర్ గౌడ్, సోమరాజు వెంకటేశ్ పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న విశ్వబ్రహ్మణులు

బడంగ్‌పేట్ మున్సిపాల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ అడవిరెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన విశ్వకర్మ మహాయజ్ఞంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి – బడంగ్‌పేట్

చెరువుల్లో చెత్తవేస్తే చర్యలు

బడంగ్‌పేట, సెప్టెంబర్ 22 : ఇదేం పద్ధతి.. చెత్త తీసుకొచ్చి చెరువులో వేయడం ఏమిటని వాహనదారుడిని మాజీమంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి మందలించారు. మురుగు నీరు చెరువులోకి పోకుండా ప్రత్యేక ట్రంక్‌లైన్లు ఏర్పాటు చేశామన్నారు. కోట్లు వెచ్చించి చెరువు సుందరీకరణ పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. చెరువుల్లో ఎవరు చెత్త వేసిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారిచేశారు. ఆదివారం సాయంత్రం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు కట్టను పరిశీలిస్తున్న క్రమంలో ఎమ్మెల్యే చూస్తుండగానే చెరువులో చెత్త వేస్తున్న అతనిని పిలిపించి మందలించారు. ఎల్బీనగర్ నుంచి చెత్త తీసుకొచ్చి చెరువులో వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామిడి రాంరెడ్డి, అరవింద్ శర్మ, కొండల్ రెడ్డి, నాగేశ్ ఉన్నారు.

మీర్‌పేట పెద్ద చెరువులో చెత్త వేస్తున్న వ్యక్తిని మందలిస్తున్న ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి

ఆధ్మాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

మన్సూరాబాద్, సెప్టెంబర్ 22 : ఆధ్మాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. జడ్జెస్ కాలనీలోని శివాజీ పార్కులో ఆదివారం వీరశైవ లింగాయత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీవసుంధర రత్న రాష్ట్రీయ సంత్ సద్గురు డాక్టర్ శివలింగ శివాచార్య మహారాజ్ అహ్మద్‌పూర్‌కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం పల్లకీ శోభాయాత్రలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి వేర్వేరుగా పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ సోమలింగ శివాచార్య మహారాజ్, బ్రహ్మశ్రీ శివానంద్ శివాచార్య మహారాజ్, బ్రహ్మశ్రీ మల్లికార్జున్ శివాచార్య ప్రవచనాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ టంగుటూరి నాగరాజు, మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్, వీరశైవ లింగాయత్ అసోసియేషన్ ప్రతినిధులు పాటిల్ మారుతి కసర్లికర్, జి. రాచప్ప, ఎల్. హన్మంతు, ఎం. శివాజి, ఎల్. రాజు డొంగ్లీకర్, బాలాజీ అంగాడి, పి. శివరాజ్, కె. కమలాకర్, సి. ప్రకాశ్, జె.యోగేశ్ పాల్గొన్నారు.

శివాజీ పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

ఆకట్టుకున్న భరతనాట్యం

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉప్పల్ మినీ శిల్పారామంలో రాయచూర్ నుంచి వచ్చిన శ్రీరాఘవ నాట్యామృత కళానికేతన్ నాట్యగురువులు శ్రీశేయస్‌జోషి శిష్యబృందంచే భరత నాట్య ప్రదర్శన ఆకట్టుకున్న. కార్యక్రమంలో శ్రీశ్రేయస్, భవాని, కృతిక, వర్ష, భవ్య, సన్నిధి, శ్రీనిధి, మనస్వి, ఖుషి, ఆపేక్ష పాల్గొన్నారు.

- రామంతాపూర్

మాజీ సీఎం కేసీఆర్ సూచన మేరకు..

రోడ్డుకు ఇరువైపుల కళకళ లాడుతున్న పూల మొక్కలు

కందుకూరు, సెప్టెంబర్ 22 : మాజీ సీఎం కేసీఆర్ పచ్చదానికి ప్రాధాన్యతను ఇవ్వాలని, ఎక్కువగా పూల మొక్కలను నాటాలని సూచించడంతో ఆయన సూచన మేరకు నాటిన పూల మొక్కలు నేడు అనేక గ్రామాల్లో సత్ఫలితాలు ఇస్తున్నాయి. రోడ్లకు ఇరువైపుల నాటిన మొక్కలు పచ్చదనాన్ని ఇస్తున్నాయి. నేదునూరు, రోడ్డు వెంట వెళ్లే వాహనాదారులతో పాటు చూపరులను పూల మొక్కలు ఆకట్టుకుంటున్నాయి. హైదరాబాద్, శ్రీశైలం జాతీయ రహదారి నుంచి గ్రామానికి వెళ్లే నాలుగు కిలోమీటర్ల దూరం, రోడ్డు వెంట మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి ప్రోత్సాహంతో మొక్కలు నాటారు. పూలమొక్కలు ఏపుగా పెరిగి పూలు పూస్తూ ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

ఆకట్టుకోవడం సంతోషకరం..

మాజీ సీఎం కేసీఆర్ సూచనలను పాటించాను. అందులో భాగంగా గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపుల మొక్కలతో పాటు పూల మొక్కలను నాటించారు. అవి నేడు పూలు పూచి చూపరులను ఆకట్టుకోవడం సంతోషంగా ఉంది.

- కాసుల రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్, నేదునూరు

మీర్‌ఖాన్‌పేట్ జడ్పీహెచ్ఎస్‌లో 2009– 10 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు కందుకూరులో సమావేశమయ్యారు. వారి ఉపాధ్యాయులు సులోచన, అమృత, శంకరయ్య, జంగయ్యను పూలమాలతో సన్మానించారు.

– కందుకూరు

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

ఉప్పల్, సెప్టెంబర్ 22 : పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్‌లు కృషి చేస్తున్నాయని 320సీ జిల్లా లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ వి. కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని డబుల్ బెడ్‌రూం హౌసింగ్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగరి గ్రీన్‌సిటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫస్ట్ వైస్ గవర్నర్ ఇన్నారెడ్డి, రెండవ వైస్ గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సిబ్బంది, విజయ డయాగ్నస్టిక్ ప్రతినిధులు, క్లాప్ దంత వైద్యవాల, సన్సీడ్ వైద్యశాల సిబ్బంది, కాలనీప్రతినిధులు పాల్గొన్నారు.

వినాయకుడి ఆశీస్సులు ఉండాలి



గణనాథుడి నిమజ్జనంలో పాల్గొన్న కల్యాణ్ రెడ్డి, అరవింద్ శర్మ, నగేశ్

ఆర్కేపురం, సెప్టెంబర్ 22 : వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కుమారుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు పటోళ్ల కల్యాణ్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పెండ్యాల నగేశ్ అన్నారు.

వాసవి కాలనీలో జైశ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జనం ఆదివారం జరిగింది. మొదటి లడ్డూను జయంత్ దామోదర్ రూ.8 లక్షలు, రెండో లడ్డూ సుకుమార్ రూ.4.50 లక్షలు, మూడో లడ్డూ సంజన రూ.3.72 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు. నిమజ్జన కార్యక్రమానికి కల్యాణ్‌రెడ్డి, మురుకుంట్ల అరవింద్‌శర్మ, పెండ్యాల నగేశ్ హాజరయ్యారు. కార్యక్రమంలో జై శ్రీరామ్ సేవా సమితి ప్రతినిధులు ప్రీతం, వెంకట్, శేఖర్ పాల్గొన్నారు.

చంపాపేట బాల గణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపంలోని గణపయ్య వద్ద పెట్టిన 25 లడ్డూలను 25 మంది లక్షా 25 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. బాలగణేశ్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు నవీన్ పటేల్, శ్రీకాంత్, బోగోజు యాదగిరి, కాంతు పటేల్, శ్రీకాంత్ యాదవ్, నవీన్, దీపక్, సందీప్, అఖిలేశ్, గణేశ్, ప్రశాంత్, అభిషేక్, పవన్ దక్కించుకున్నారు.

- సైదాబాద్

హామీలు నేరవేర్చకుంటే పోరాటం చేస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గసభ్యులు చంద్రమోహన్

ఆర్కేపురం, సెప్టెంబర్ 22 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చకపోతే ప్రభుత్వంపై పోరాటం చేస్తామని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.చంద్రమోహన్ అన్నారు. ఆదివారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో సీపీఎం 5వ మహాసభ నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సీపీఎం జెండా ఎగరవేశారు. ఎన్టీఆర్ నగర్ సీపీఎం కార్యదర్శిగా గోపినాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కీసరి నర్సిరెడ్డి, వెంకన్న, కట్ట శ్రీనివాస్, వీరయ్య, రాజు, పద్మ, వెంకన్న, రాంచందర్ పాల్గొన్నారు.

పోక్సో చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

చిక్కడపలి : పోక్సో చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు బుర్ర శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పోక్సో చట్టం దుర్వినియోగాన్ని అడ్డుకోవాలని కోరుతూ ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో వద్ద మహిళలు, చిన్నారులతో కలిసి బుర్ర శ్రీనివాస్ నిరసిన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు ప్రేమ పాఠం చెప్పానని తప్పుడు ఆరోపణలో కొందరు 2021లో చిక్కడపల్లి పీఎస్‌లో పోక్సో చట్టం కింద కేసు పెట్టించి తనను జైలుకు పంపారని ఆయన వాపాయారు. చట్టాలను దుర్వినియోగం చేసి అంగవైకల్యం ఉన్న తన లాంటి అమాయకులు బలికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

25న జాతీయ స్థాయి ఖురాన్ కంఠస్థ పోటీలు

సుల్తాన్‌బజార్ : 25న జాతీయ స్థాయి మాహెరుల్ ఖురాన్ కంఠస్థ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్‌జెడ్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ చైర్మన్ ఖారీ అబ్దుల్ రహమాన్ తెలిపారు. గన్ ఫౌండ్రీలోని మీడియా ప్లస్ ఆడిటోరియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విజేతలుగా నిలిచిన వారికి గుడిమల్కాపూర్‌లోని కింగ్ ప్యాలెస్‌లో బహుమతులను అందజేస్తామన్నారు. పోటీల్లో మొదటి విజేతకు లక్ష , ద్వితీయం రూ. 50 వేలు ,తృతీయ స్థానంలో నిలిచిన విజేతకు రూ.25 వేల నగదును అందజేయడంతో పాటు ఈ ముగ్గురు విజేతలకు ఉచితంగా ఉమ్రా యాత్ర చేయిస్తామన్నారు. సమావేశంలో హఫీజ్ వకార్ యూనస్ అలీ ఖాన్,ముఫ్తీ మహమ్మద్ ముబీన్ ఖాస్మీ, హఫీజ్,ఖారీ మహమ్మద్ అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

రామంతాపూర్,సెప్టెంబర్ 22: కెప్టెన్ వీరరాజారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రామంతాపూర్ రెడ్డి సంఘం భవన్‌లో పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు రామంతాపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పసుల ప్రభాకర్ రెడ్డి, తడిసిన సురేందర్ రెడ్డి, ధర్మమాధవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కాంతాల నారాయణరెడ్డి , మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రమీలారెడ్డి, సంగం ప్రతినిధులు రావినర్సింహా రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి ,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న గో ధ్వజ్ స్థాపన భారత్ యాత్ర

యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వక్కలంక శ్రీనివాస్, ఆలూరి

ఆర్కేపురం, సెప్టెంబర్ 22 : వచ్చే నెల 9న రవీంద్ర భారతిలో ముకుందానంద బ్రహ్మచారిజీ, దక్షిణ పీఠం ఆధ్వర్యంలో గో ధ్వజ్ స్థాపన భారత్ యాత్ర – 2024 కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర శంకరాచార్య స్వాగత కమిటీ చైర్మన్ చిల్లప్ప, లక్ష్మీరాజ్యం సమక్షంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు తెలిపారు. ఆదివారం గో ధ్వజ్ స్థాపన భారత్ యాత్ర – 2024 కు సంబంధించిన పోస్టర్‌ను ఆలూరితో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సనాతన ధర్మంలో వేదాలు ఉపనిషత్తులు, పురాణాలు, ఇతర ధర్మ శాస్త్రాల్లో గోవు మహిమానిత్వంగా చెప్పబడిందన్నారు. గోవును ఒక ప్రాణిగా కాకుండా తల్లిగా గౌరవించడం భారతజాతి లక్షణమని పేర్కొన్నారు. రాజ్యాంగం, చట్టాల్లో గోవును రాష్ట్ర జాబితా నుంచి కేంద్ర జాబితాకు మార్చి గో మాతకు జాతీయమాతగా గౌరవం ఇచ్చి గో హత్యను నిలిపివేయాలని కోరారు. 9న జరిగే కార్యక్రమానికి జగద్గురువు శంకరాచార్య స్వామి అభిముక్తేశ్వరానంద సరస్వతి –1008 హాజరవుతారని చెప్పారు. గో ప్రేమికులు, హిందువులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 22 : నల్లగొండ పట్టణంలోని సావర్కర్ నగర్‌లోని శ్రీ శారదా విద్యా మందిర్ పాఠశాల 1999 – 2000 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు నగరంలో కలుసుకున్నారు. 25 ఏండ్ల తర్వాత హైదరాబాద్ రోడ్‌లోని మనోరమ ఫంక్షన్ హాల్‌లో 60 పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించారు. విలువైన చిన్ననాటి జ్ఞాపకాలు.. తమ ప్రధానోపాధ్యాయులు తుమ్మగోటి నాగేందర్‌ను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో ఉపాధ్యాయులు సరళ టీచర్, ఎడ్ల సైదులు , కాంచనపల్లి వెంకటమ్మ టీచర్, మల్లికార్జున్, మురళీ కృష్ణ పాల్గొని వారి సందేశాన్ని అలనాటి స్మృతులను గుర్తుకు చేసుకొని వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని అందించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన తాటి లక్ష్మణ్, కంచనపల్లి వాసుదేవ రావు, మరిపల్లి జైపాల్, మం చుకొండ యశ్వంత్, భాగ్యశ్రీ, రాధ, కల్పన పాల్గొని దిగ్విజయంగా నిర్వహించారు.

శుభాకాంక్షలు

టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌కు పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మలక్‌పేట ఏ – బ్లాక్ అధ్యక్షుడు బద్దం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

- మలక్‌పేట

గంటపాటు వ్యాయామం చేయాలి

మన్సూరాబాద్, సెప్టెంబర్ 22 : ప్రజలు ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజు గంటపాటు వ్యాయామం చేయాలని రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి అల్కాపురి చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'విల్‌పవర్ జిమ్'ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రైనర్ల పర్యవేక్షణలో జిమ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సైదులు, వంటిపాక వినయ్‌కుమార్, అనంతుల కాలనీ అధ్యక్షుడు అనంతుల సురేందర్‌రెడ్డి, సిద్దాల ఐలయ్య, శివచరణ్ రెడ్డి, బండ సురేందర్ రెడ్డి, ప్రసాద్, బాబ్జీ, రంగారెడ్డి, గోల్కొండ మైసయ్య పాల్గొన్నారు.

శ్రీ శారద నృత్య నికేతన డ్యాన్స్ అకాడమీ వార్షికోత్సవం సందర్భంగా కూచిపూడి నృత్య ప్రదర్శన రవీంద్రభారతిలో నిర్వహించారు. వక్తలుగా దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.వి.రమణ,ఆర్.గిరిధర్ (ఐపీఎఎస్)లు విచ్చేశారు. కార్యక్రమంలో శ్రీశారద నృత్య నికేతన డైరెక్టర్ శైలజ ప్రసాద్ పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

నవ్యనాటక సమితి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరుగుతున్న 49వ అఖిల భారత సంగీత, నృత్య పోటీలలో భాగంగా 4వ రోజు ఆదివారం ప్రత్యేక సంచికను వక్తలు జి. వసుంధర, డాక్టర్ కళాకృష్ణ, కె. సాగరరావు, వాసా గోపినాధరాలు ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ సంగీత, నృత్య గురువులు పాల్గొని యువ ఔత్సాహిక కళాకారులకు పలు అంశాలపై ప్రసంగాలతో వివరించారు.

- తెలుగు యూనివర్సిటీ